***RELEASED FROM***

***CPI(M) State Office***

H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

**విజయవాడ,**

**తేది : 17 ఏప్రిల్, 2020.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**

గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** ఈరోజు వామపక్ష పార్టీలు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం.
– **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : కరోనా నేపథ్యంలో ప్రజలకు తక్షణ సహాయక చర్యల నిమిత్తం...**

వివిధ జిల్లాల్లో బాధితుల నుండి వచ్చిన విజ్ఞాపనల మేరకు, ఈ క్రింది సమస్యల పరిష్కారం కోసం వామపక్ష పార్టీలు తమరికి విజ్ఞప్తి చేస్తున్నాయి. చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము.

**1)** వలస కూలీలు, కార్మికులు స్వస్థలాలకు వెళ్ళడానికి వస్తున్న వారికి, దారి మధ్యలో అన్ని రకాల చేయూత సహకారాలు అందించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రభుత్వం ఉచిత రవాణా ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాము.

**2)** భవన నిర్మాణం, ఆటో, ముఠా, హాకర్లు తదితర అసంఘటితరంగ కార్మికులకు సంక్షేమ బోర్డుల ద్వారా రూ.10,000లు ఆర్థిక సహాయం అందించాలి.

**3)** పనులు కోల్పోయిన వారందరికి రూ.10,000లు ఆర్థిక సహాయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయాలి.

**4)** కేరళ తరహాలో 17 రకాల నిత్యావసరాలు అందరికి అందించాలి. రేషన్ కార్డులు లేని వారికి కూడా ఇవి అందాలి.

**5)** వలస కార్మికులకు రూ.10,000లు ఆర్థిక సహాయంతోపాటు, రేషన్, నిత్యావసర వస్తువులు ఇవ్వాలి. ఫంక్షన్ హాల్స్‌లో వీరికి పునరావాసం కల్పించాలి. వలస కార్మికులు ఎక్కడ ఉంటే అక్కడ ఉచితంగా భోజనం అందించాలి. వైద్య సౌకర్యం కల్పించాలి.

**6)** ప్రయివేటు రంగంలో పనిచేసే కార్మికులకు వేతనాలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రావిడెంట్ ఫండ్ (పిఎఫ్) పొందే కార్మికుడికి, యజమాని వాటా ప్రభుత్వమే చెల్లిస్తానన్న వాగ్దానం అమలు కావాలి.

**7)** 3 సిలిండర్లు ఉచిత గ్యాస్ ఉజ్వల పథకానికే కాకుండా దీపంతో సహా అన్ని పథకాలకు వర్తింప చేయాలి.

**8)** 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించిన పేదలకు 3 నెలల పాటు చార్జీలు రద్దు చేయాలి. పెనాల్టీలు అందరికీ రద్దు చేయాలి. మిగిలిన వారికి చెల్లింపులో వెసులుబాటు ఇవ్వాలి.

**"త్రిప్పి చూడగలరు"**

9) ధాన్యం గిట్టుబాటు ధరలకు, పండ్లు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను సరసమైన ధరలకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. మార్కెట్‌కు రవాణా సౌకర్యం కల్పించి అమ్ముకునే అవకాశం కల్పించాలి. అలాగే ఆక్వా ఉత్పత్తులకు కూడా మార్కెటింగ్‌కు తోడ్పడాలి.

10) ఉపాధిహామీ పనులు కల్పించాలి. బకాయిలు ఇవ్వాలి.

11) హాట్‌స్పాట్‌లు కాని ప్రాంతాలలో రవాణా సౌకర్యం కల్పించి వ్యవసాయం, పరిశ్రమలు, వ్యాపారాలు, ఉపాధి చేసుకునే అవకాశం కల్పించాలి.

12) మున్సిపల్, అంగన్‌వాడీ, ఆశా, హెల్త్, విద్యుత్ ఇతర అత్యవసర సర్వీసులలో పనిచేసే సిబ్బందికి వేతన బకాయిలు వెంటనే ఇవ్వాలి. అదనపు ఇన్‌సెంటీవ్‌లు ఇవ్వాలి.

13) వైద్యులకు, వైద్య సిబ్బందికి, పారిశుధ్య కార్మికులకు, ఆశా, పోలీసు, గ్రామ వలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బందికి తగినంతగా రక్షణ పరికరాలు ఇవ్వాలి.

14) కరోనా పరీక్షలు ఫలితాలు బాగా ఆలస్యం అవుతున్నాయి. త్వరితంగా రావడానికి చర్యలు చేపట్టాలి. విస్తృతంగా పరీక్షలు చేయడానికి ప్రయివేటు వైద్యశాలలను కూడా ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకోవాలి.

15) గోడౌన్‌లలో మూలుగుతున్న కోట్లాది టన్నుల ధాన్యాన్ని కుటుంబానికి 100 కిలోల చొప్పున కేంద్రం పంపిణీ చేయాలి.

అభినందనలతో...

(కె.రామకృష్ణ)
సిపిఐ

(పెనుమల్లి మధు)
సిపిఐ(యం)

సం/-
(వై.సాంబశివరావు)
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

సం/-
(జాస్తి కిషోర్‌బాబు)
సిపిఐ(యంఎల్)

సం/-
(కాటం నాగభూషణం)
యంసిపిఐ(యు)

సం/-
(బి.బంగార్‌రావ్)
సిపిఐ(యంఎల్) లిబరేషన్

సం/-
(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

(బి.ఎస్. అమర్‌నాథ్)
యస్‌యుసిఐ(సి)

(పి.వి.సుందరరామరాజు)
ఫార్వర్డ్‌బ్లాక్

(జానకి రాములు)
రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ